


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




సూర్యాపేట | శనివారం | 02-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 4 | సంచిక : 133 | పేజీలు : 4 | వెల : రూ. 1/-

## బంగ్లాదేశ్‌కు యూనస్ పాలనతో
# పెను ముప్పు

- యూనస్ పాలనలో విఫల రాజ్యంగా బంగ్లాదేశ్
- ఉగ్రవాదులకు అడ్డాగా మారుతోందని అమెరికా సంస్థ హెచ్చరిక
- అదుపు తప్పుతున్న ఆర్థిక వ్యవస్థ, ఆకాశాన్నంటుతున్న ధరలు
- భారత్‌ను దూరం చేసుకుని చైనా, పాక్‌లతో స్నేహం
- మైనారిటీలపై ఆగని దాడులు, ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 01(నిజం చెపుతాం): బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్ర వైఫల్యాల బాటలో పయనిస్తోందని, దేశం ఉగ్రవాదులకు సురక్షిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని అమెరికాకు చెందిన ప్రముఖ మేధోమథన సంస్థ 'గేట్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్' సంచలన నివేదిక వెల్లడించింది. యూనస్ పాలనలో బంగ్లాదేశ్ ఒక లౌకిక ప్రజాస్వామ్యం నుంచి మతతత్వ రాజ్యంగా రూపాంతరం చెందుతోందని శుక్రవారం విడుదల చేసిన నివేదికలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

2024 ఆగస్టులో షేక్ హసీనాను గద్దె దింపిన తర్వాత యూనస్ అధికారంలోకి వచ్చారు. అప్పటి నుంచి దేశం రాజకీయ గందరగోళం, ఆర్థిక సంక్షోభం, సామాజిక విచ్ఛిన్నంలోకి జారుకుందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఛాందసవాద ఇస్లామిక్ శక్తుల ప్రాబల్యం పెరిగిపోయిందని, హిజ్బ్ ఉత్-తహ్రీర్ వంటి సంస్థలు ఖలీఫత్ పాలన కోసం బహిరంగంగా ర్యాలీలు చేస్తుంటే, హెఫాజత్-ఎ-ఇస్లాం బంగ్లాదేశ్ వంటి సంస్థలు మహిళల హక్కులకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నాయని వివరించింది. జమాత్-చార్ మోనై నాయకుడు ముఫ్తీ సయ్యద్ మహమ్మద్ ఫైజుల్ కరీం, ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ల తరహాలో ఇస్లామిక్ షరియా చట్టాన్ని అమలు చేయాలని కోరుతున్నారని, దీనిపై యూనస్ ప్రభుత్వం మౌనంగా ఉండటం వారి బలహీనతకు లేదా పరోక్ష అంగీకారానికి నిదర్శనమని నివేదిక ఆరోపించింది.

మైనారిటీలైన హిందువులు, ఇతర వర్గాలను రక్షించడంలో యూనస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నివేదిక తీవ్రంగా విమర్శించింది. 2024లో చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లో చక్మా వర్గానికి చెందిన సుమారు 100 ఇళ్లు, దుకాణాలను తగులబెట్టినా, బంగ్లాదేశ్ సైన్యం కనీసం జోక్యం చేసుకోలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంది

## ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం
# షెడ్యూల్ విడుదల

- ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ
- సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక
- అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన



ఢిల్లీ, ఆగస్టు 01(నిజం చెపుతాం): నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు.

పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

## ఏపీ పోలీస్ కానిస్టేబుల్ తుది
# ఫలితాలు విడుదల

- ఫలితాలను విడుదల చేసిన హోం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా
- ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఫలితాలు




హైదరాబాద్, ఆగస్టు 01(నిజం చెపుతాం): ఏపీలో పోలీసు కానిస్టేబుల్ నియామకాల తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర హోం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఈ రోజు ఉదయం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in/లో ఫలితాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఇక, ఈ ఫలితాల్లో గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే జి.రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, మెరుగు అచ్యుతారావు 144.5 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు

## బీజేపీ కోసం
# ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోంది

- ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య
- రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం



ఢిల్లీ, ఆగస్టు 01(నిజం చెపుతాం): ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

# బనకచర్ల కట్టి తీరుతామంటున్న లోకేశ్

- కేంద్రంతో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత
- లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ



హైదరాబాద్, ఆగస్టు 01(నిజం చెపుతాం): కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు

## జగన్ నెల్లూరు పర్యటనపై
# మూడు కేసులు నమోదు

- గురువారం నెల్లూరులో పర్యటించిన జగన్
- వైసీపీ నేతలు, కార్యకర్తలు నిబంధనల ఉల్లంఘన
- మూడు కేసులు నమోదు చేసిన పోలీసులు



హైదరాబాద్, ఆగస్టు 01(నిజం చెపుతాం): వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా మూడు పోలీసు కేసులు నమోదయ్యాయి. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు నిబంధనలు ఉల్లంఘించడంతో పోలీసులు ఈ కేసులు నమోదు చేశారు. మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికెళ్లే రోడ్డు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలు లాగిపడేసి.. పరుగులు తీశారు. దాంతో కావలికి చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మాలకొండయ్య బారికేడ్ కింద పడిపోవడంతో చేయి విరిగింది. ఈ ఘటనలో ప్రసన్న, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, పాతపాటి ప్రభాకర్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ పర్యటన సందర్భంగా రోడ్డుపై ధర్నా చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించినందుకు ప్రసన్నకుమార్‌రెడ్డి, మరికొందరిపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్ ర్యాలీ చేపట్టినందుకు దర్గామిట్ట పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

# అన్నా బాహు సాఠే అడుగు జాడలో నడవాలి



ఇచ్చోడ ఆగస్టు 01,(నిజం చెబుతాం న్యూస్)లోక్ షాహిర్, సాహిత్య సామ్రాట్ అన్నా బాహు సాఠే 105 జయంతి వేడుకలను ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

అన్నా బాహు సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శుక్రవారం జన్నారపు సాయబ్ రావు మాట్లాడుతూ అణగారిన వర్గాలను చైతన్యవంతం చేసిన అన్నా బాహు సాఠే కృషిని అందరూ స్మరించు కోవాలని.

కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని కొనియాడారు. నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శివ రెడ్డి, సిరిసిల్ల భూమన్న, రాజన్న,అన్నల లక్ష్మణ్, చిట్టి రవి, అశోక్, మధుకర్, గణేష్, దుర్గన్న,రవి, చింటూ, శ్రీను,లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి విద్యార్థులే పునాదులు

–బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడ ఆగస్టు 01,(నిజం చెపుతాం ) బోథ్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత బాలికల పపాఠశాలను సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు శుష్ (పాద రక్షకాలు) 93 మంది విద్యార్థులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులు కల్పనకు కృషి చేస్తాను అని అన్నారు. అదేవిధంగా నేటి బాలలే రేపటి దేశ అభివృధికి పునాదులు అని అన్నారు అందరూ కష్టపడి కాకుండా ఇష్టం తో చదువుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు , స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్, తదితరులు ఉన్నారు.

# శంకర్ గౌడ్ అంకితభావంతో పనిచేసి వృత్తికే వన్నెతెచ్చారు

–మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 01 (నిజం చెపుతాం):
శంకర్ గౌడ్ పదవీ విరమణ వీడ్కోలు సభ శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ నందు ఉపాధ్యాయులు,అభిమానులు,శ్రేయోభిలాషులు,పత్రికా ప్రతినిధులతో ఘనంగా జరిగింది.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మరియు మాజీ ఎం.పి,మాజీ ఎం.ఎల్.ఏ రావుల.చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పలుస.శైలజా శంకర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశానికి బైరోజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ
శంకర్ గౌడ్ తన అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చినారు అని రిటైర్మెంట్ తర్వాత తన శేషజీవితాన్ని కాదు తన అనుభవంతో సమాజ సేవకు విశేషమైన జీవితాన్ని ఉపయోగించాలని సూచించారు.శంకర్ గౌడ్ రిటైర్మెంట్ నిన్న జరిగింది. నేడు తన పుట్టినరోజు కావడం యాదృచ్ఛికం అయినా సమాజములో శంకర్ గౌడ్ నూతన పాత్ర పోషించటానికి నాంది కావాలని ఆకాంక్షించారు.సాహితీ కళావేదిక ప్రారంభించి ఎందరో కళాకారులను,సంస్కృతి సాంప్రదాయాలను సమాజానికి తెలియజేసినారని వారి మున్ముందు చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని మరోసారి వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరాలంటే గురువుల బోధన,ఆశీర్వాదం ముఖ్యమని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తించిన శంకర్ గౌడ్ ధన్యజీవి అని కొనియాడారు.శంకర్ గౌడ్ వృతి ఉపాధ్యాయుడు అయిన ప్రవృతి రీత్యా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు,సమాజ సేవలు చేశారని వారు స్థాపించిన కళా సాహితీ వేదిక భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమైంది అని అన్నారు.వనపర్తి సంస్థానం విద్యకు,సాగునీరు,తాగు నీరుకు పాలకులు పెట్టింది పేరని అటువంటి మన వనపర్తిని పాలకులు ఎవరైనా బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్,వామను గౌడ్,వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,ఉపాధ్యాయులు రవిప్రసాద్,కంటే.ఆంజనేయులు,వరప్రసాద్,జన జ్వాల.రాధాకృష్ణ,రాజారాం ప్రకాష్,షేక్.జహంగీర్,బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్,ఆవుల.రమేష్,యుగంధర్ రెడ్డి,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేత



నాగారం ఆగస్ట్ 01. నిజం చెపుతాం:
నాగారం మండల కేంద్రనికి ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ఇటీవల మంజూరు అయిన 24 ఇందిరమ్మ ఇండ్లకు అదనంగా మరొక 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలనీ కోరుతూ నాగారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ మారయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు, నిరుపేదలకు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలి అని లేనిపక్షంలో ధర్నాలు ,రాస్తారోకోలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్క సైదులు, బిఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, గంట నర్సయ్య,పానగంటి వెంకన్న ,కడారి లింగామల్లు, చిప్పలపల్లి యల్లయ్య, మధు, సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల అపహరణ



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి ఆగస్టు 01 (నిజం చెపుతాం ):
నారాయణ ఖేడ్ మండలం లోని ఆకుల లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి తుకారాం కు చెందిన తన పాడి ఆవులు లేగలను రోజువారిగా తన పొలంలో గురువారం నాడు రాత్రి కి కట్టివేశాడు. అదే రాత్రి 2 గంటల సమయంలో ధుండగులు వచ్చి వాటికి మత్తు మందులు ఇచ్చి వాహనం లో ఎక్కించారు ఈ విషయం రోడ్డున వెళ్లే ఇద్దరం వ్యక్తులు గమనించి పక్కన ఉన్న జుకల్ తాండాకు చెందిన గోవింద్ నాయక్ కు తెలిపారు. విషయం తెలుసుకున్న గోవింద్ నాయక్ ఉటాఉటిన అక్కడికి వెళ్లే అక్కడ రెండు పశువులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి ఈ విషయం గ్రామంలోని పశుయాజమానికి తెపాడు.. అతను వెళ్లి చూసే సరికి 2 ఆవులు లేవు ఉన్న రెండు జీవత్సవంగా పడి ఉన్నాయి.. ఎటు తోచని ఆయన గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్క రెడ్డి కి తెలియజేయడంతో అదే సమయ. లో ఆయన వెళ్లి వాటికి చికిత్స చేశారు. ప్రస్తుతం వాటి పరిస్థితి మేరుగ్గావుంది. కానీ ప్రాణంతో పెంచుకున్న మా పాడి పశువులను దొంగిలించిన వారి ఆచూకీ కనుక్కోని నిరు పేదలమైన మాకు న్యాయం చేయాలని రైతు తుకారాం నారాయణ ఖేడ్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తన ఆవెధవ వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా కిరణ్ స్టార్ ఫ్లెక్సీ వార్షికోత్సవ వేడుక



–నిరుపేద కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఇద్దరికీ 50 కేజీల బియ్యం వితరణ

భద్రాచలం జులై 31(నిజం చెపుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పుట్టినరోజు, పెళ్లిరోజు నాడు మనకి ఉన్నదాంట్లో ఇతరులకు సహాయం చేయడం, నిరుపేదలకు, యాచకులకు ఒక పూట కడుపు నింపినవారము అవుతామని స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అన్నారు. పట్టణంలోని చర్ల రోడ్డు నందు ఉన్న కిరణ్ స్టార్ ఫ్లెక్స్ 13వ వార్షికోత్సవ వేడుక ఘనంగా జరిగింది.ముందుగాశ్రేయోభిలాషులు,మిత్రుల సమక్షంలో షాపు వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన ఇద్దరు నిరుపేద మహిళలకు 25 కేజీలు చొప్పున 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ సందర్భంగా స్టార్ ఫ్లెక్స్ కిరణ్ మాట్లాడుతూ.2012 లో నిఖిత హాస్పిటల్ పక్కన స్టార్ ఫ్లెక్స్ షాప్ ను స్థాపించడం జరిగింది.కొన్ని అనివార్య కారణాల రీత్యా 3 సంవత్సరాల క్రితం షాప్ ను పాంచ్ జన్య సూపర్ మార్కెట్ పక్కకు మార్చడం జరిగింది. షాప్ ఎక్కడ ఉన్నప్పటికీ స్టార్ ఫ్లెక్స్ కిరణ్ అనే అభిమానంతో.13 సంవత్సరాల నుంచి ఆధార అభిమానాలు చూపిస్తున్న మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు.రానున్న రోజుల్లో వ్యాపార అభివృద్ధి తో పాటు, సమాజ సేవలో మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్, కోకిరాల రవి, మీసాల గోపి, పావురాల హరీష్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నిరసన



భద్రాచలం ఆగస్టు 1(నిజం చెపుతాం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎస్సీ వర్గీకరణ అమలులో మన రాష్ట్రంలో మన జాతి విద్యార్థి, యువకులకు కాలేజీ అడ్మిషన్లు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో తీవ్ర నష్టం జరగబోతుంది. ఈ నష్టాన్ని ఎదుర్కోవటానికి మనమందరం ప్రజాస్వామిక పోరాటాలతో మరొకసారి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ తక్షణమే ఉద్యమ కార్యాచరణ చేయవలసిన సమయం ఆసన్నమైనది. మన రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ గత సంవత్సరం మనమందరం ఐక్యమత్యంతో ఉద్యమాలు చేసి మన ఐక్యతను మన బలాన్ని సమాజానికి చూపించాము సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ విషయాన్ని ఇచ్చిన సూచనలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటించకుండా కాంగ్రెస్ పార్టీ తన అధికార దాహంతో మన జాతికి తీవ్ర నష్టం చేసింది. వర్గీకరణ అమల్లో మన మూడవ గ్రూపులో రోస్టర్ పాయింట్లు ఎక్కువ చేసి మన విద్యార్థి యువకులకు తీవ్రమైన నష్టం వచ్చేటట్లు చేశారు.డిమాండ్స్,1.ఎస్సీ వర్గీకరణ ద్వారా చేసిన మూడు గ్రూపులలో మూడవ గ్రూపు రోస్టర్ పాయింట్ వలన తీవ్ర నష్టం జరుగుతుంది వెంటనే ఈ రోస్టర్ పాయింట్స్ ను సరి చేయాలి.2.ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్ ఉద్యోగ నోటిఫికేషన్ సంక్షేమ పథకాలలో లో వర్గీకరణ చేయరాదు.3.ఎస్సీల పెరిగిన జనాభా ప్రాతిపదికన 20% శాతం రిజర్వేషన్లు పెంచాలి.4.ప్రైవేటు రంగంలో ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి రిజర్వేషన్లు అమలు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయరాదు.మూసివేసిన ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించాలి.5.మాల సంక్షేమ భవన నిర్మాణానికి చేసి ఐదు ఎకరాల భూమి 10 కోట్ల రూపాయలు ఇవ్వాలి.6.హైదరాబాదులో లోయర్ ట్యాంక్ బండ్ క్రింద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని పునరుద్ధరించాలి7.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసంగాలు వారు రాసిన వ్యాసాలను రాష్ట్రప్రభుత్వం ముద్రించాలి.8.మాల మాల కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.9.గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి,మాల సంఘాల జేఏసీ అల్లాడి పౌలురాజ్ బుయ్యన వీరబాబు,చెట్టి రాజరత్నం,తుమ్మల కిరణ్,కొట్టే అనిల్ కుమార్,దార కార్తీక్,డేగల శివ,పట్టణ అధ్యక్షులు,చలికాని రమేష్,మహిళలు కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు పెద్దపీట

ఓ బి సి జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు



ఆగస్టు 1నిజం చెపుతాం న్యూస్:
వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం ఓ బి సి సెల్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మాన.ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబుకి ఓ బి సి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల గ్రంథాలయంలో శాలువాతో సత్కరించి బొకే అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో కష్టపడేటువంటి వీరబాబుకి గ్రంథాలయం చైర్మన్ ఇవ్వడం బీసీలుగా గర్విస్తున్నాం అట్లాగే ఈ మధ్యకాలంలో మన జిల్లా నుండి ముగ్గురు బీసీ నాయకులకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ పదవులు ఇవ్వడం జరిగింది అట్లాగే ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా బీసీ బిడ్డ శ్రీహరి అన్ననియమించడం జరిగింది దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యే లు ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నా అనడానికి మన జిల్లా నే ఆదర్శమని చెప్పారు ఈ కార్యక్రమంలో ఓ బి సి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్ జిల్లా జనరల్ సెక్రటరీలు రంజిత్ నాయుడు సైదుబాబు సుజాతనగర్ మండల అధ్యక్షుడు కసరబైన లక్ష్మణ్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు రేగళ్ల వీరబాబు బీసీ నాయకులు బొబ్బల వెంకట్ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీసీ బిల్ సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ




తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ వీరన్న మరియు తెలంగాణ రాష్ట్ర యుపిఎఫ్ కోఆర్డినేటర్ మంజుల ఆధ్వర్యంలో 72 గంటల దీక్ష పోస్టర్ ఆవిష్కరణ.భద్రాచలం ఆగస్టు 1(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఆగస్టు 4 ,5 ,6 తేదీలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో బీసీ బిల్ సాధన కోసం తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జరగనున్నటువంటి 72 గంటల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ ఆంధ్రలోకలిసినటువంటిఐదు.గామపంచాయతీయతీలుగుండాల,పిచ్చుకలపాడు,పురుషోత్తపట్నం,కన్నాయిగూడెం, ఎటపాక ఐదు గ్రామపంచాయతీ లను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఒంటరిపోరాటంచేస్తున్నారని.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సాధన కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పోరాటం చేస్తున్నారని.ఇందులో ముస్లిం సోదరులకు ఎంత రిజర్వేషన్ ఇస్తున్నారు రేవంత్ రెడ్డి తెలపాలని రేవంత్,రెడ్డి,ఆంధ్రప్రదేశ్,ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఇద్దరుఒకటేననిఇద్దరు కలిసే నాటకాలు ఆడుతున్నారని
రేవంత్ రెడ్డికి తెలంగాణపై ఎటువంటి చిత్తశుద్ధి ఉన్న బిసి సంక్షేమ సాధన కోసం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని.ఆగస్టు 4 ,5, 6 తేదీలలో హైదరాబాదులో ఇందిరా పార్క్ లో జరగనున్నటువంటి
72 గంటల నిరాహార దీక్షను ముంపు ప్రాంతప్రజలు భద్రాచలం నియోజకవర్గం అంత ప్రజలు కూడా విజయవంతం చేయాలని వారు అన్నారు.ఆంధ్రాలో కలిసినటువంటి రాముల వారి భూములు కూడా తిరిగి తెలంగాణలోకి రావాలి అంటే ఐదు గ్రామపంచాయతీ తిరిగి తెలంగాణలోకి రావాలని వారు అన్నారు.

# సుర్దేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం



పాలేరు, ఆగస్టు 01( నిజం చెపుతాం న్యూస్):
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గూర్చి అధికారుల ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం జరిగినది. ఆడిట్ అధికారులు మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్ని రోజుల పని దినాలు జరిగినవి, మరియు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా రైతులకు కావలసిన నీటి కాలువ పూడికి తీతలు ఎంతవరకు తీయడం జరిగినదని, ఇంకా జరగవలసిన పని కార్యక్రమాలు ఏమైనా ఉన్నవా, ఇప్పటివరకు ఎంతవరకు చేశారు అని మరియు జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలకు సకాలంలో అమౌంట్ అందుతుందా లేదా, గ్రామ పరిధిలో గ్రామ ఉపాధి హామీ పథకం అధికారితో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పెద్దలు కడియాల శ్రీనివాసరావు, కొనగండ్ల వెంకటేశ్వరరావు, బండారు వెంకటేశ్వరరావు, గంజి రామదాస్, గడుపూడి ధనమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి



–జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని,అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని,దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ట్రేని కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ఫ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి వద్ద రోడ్డు వెడల్పు చేయాలంటూ టీడీపీ డిమాండ్.



భద్రాచలం ఆగస్టు 1(నిజం చెపుతాం న్యూస్):
కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో సిసి రోడ్డుపై ఏర్పడుతున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.రహదారి ఇరుకుగా ఉండటంతో ఎమర్జెన్సీ సేవలు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే, వెంటనే ఆ సిసి రోడ్డును విస్తరించి, వెడల్పు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం,పల్లింటి దేశప్ప, అభినేని శ్రీనివాసరావు ఇంకాకొడాలి చంటి,రేపాక రాంబాబు, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ,గున్నం రమేష్ బాబు, భాష్యం రమణ, నూతలపాటి దాసయ్య రాజమండ్రి అచ్యుత కొండవీటి చిరంజీవి కొండవీటి రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్

జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ – ఎక్స్ ఐబీ విడుతలో 54 మంది బాల కార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ –ఎక్స్ ఐ విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ ఐ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ ఐ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ –ఎక్స్ ఐ లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# రైతులకు అవసరమైన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలి

రైతులకు అవసరమైన అన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలి–జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 01(నిజం చెపుతాం):
శుక్రవారం సారంగాపూర్ మండలం చించోలి.బి గ్రామంలోని డిసిఎంఎస్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఏర్పాటు చేసిన స్టాక్ బోర్డును పరిశీలించారు. తప్పకుండా ప్రతిరోజు రైతులకు ఎరువుల దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా ఇతర ఎరువుల వివరాలు అర్థమయ్యేలా స్పష్టంగా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఎరువులు అమ్మకానికి సంబంధించి రసీదులను తనిఖీ చేశారు. అన్ని రసీదులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ, గడువు తీరిన ఎరువులను విక్రయించవద్దని హెచ్చరించారు.

గ్రామానికి చెందిన పలువురు రైతులతో మాట్లాడుతూ, రైతులు సాగు చేస్తున్న పంటలు, వారికి అవసరమైన ఎరువుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాలలో అన్ని పంటలకు సరిపడిన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని వారికి చెప్పారు. ఎరువుల విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. పంటలకు అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులను వేయాలన్నారు. అధిక యూరియా వేయడం వల్ల పంటల దిగుబడి పెరుగుతుందనేది అపోహ మాత్రమే అని చెప్పారు. అధిక ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుందని వివరించారు.అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణంలోని స్టాక్ బోర్డును పరిశీలించారు. యూరియా, డిఏపి అమ్మకాలకు సంబంధించిన రసీదులను పరిశీలించి, ప్రతి అమ్మకానికి సంబంధించిన రసీదును సంబంధిత రైతుకు కచ్చితంగా అందించాలని అన్నారు. పురుగుల మందు లేబుళ్లను పరిశీలించి, గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే పురుగుల మందులను మాత్రమే రైతులకు విక్రయించాలని అన్నారు. గడువు తీరిన, నకిలీ మందులను విక్రయించవద్దని అన్నారు. సంబంధిత అధికారులు అంతా ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తూ ఉండాలని ఆదేశించారు.ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్.ఎస్( డి) పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ జన జాగృతి




టిఆర్ఎస్ (డి) పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల కోసం, బోనాల వేడుకల కోసం, తెలంగాణ సంస్కృతి ,ఆచార సంప్రదాయాలు తెలంగాణ సబ్బండ వర్గాలకు చేరే విధంగా ఏర్పడినదే తెలంగాణ జన జాగృతి,తెలంగాణలో మహిళా చైతన్యం కోసం, సామాజిక మార్పు కోసం, మహిళా సంక్షేమం కోసం, మహిళల అభ్యున్నతి కోసం ఏర్పడినదే తెలంగాణ జన జాగృతి
రాష్ట్ర అధ్యక్షురాలుగా కంచర్ల మంజూష, రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా తోడేటి స్వరూప,రాష్ట్ర కార్య నిర్వహణ అధ్యక్షురాలుగా సింగరాజు శ్యామల, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జన్నాస్వరలత, ఒంటెద్దు సైదమ్మ, మైల సురేఖ, పోచబోయిన రేఖ,సహాయ కార్యదర్శులుగా గైని లక్ష్మీబాయి, నాగేండ్ల రేణుక, చిలక బత్తిని పద్మ, కొత్తపల్లి శారద,ఎం సంగీత,రాష్ట్ర కమిటీ సభ్యులుగా వల్లూరి శ్రీలత, గద్దాల లక్ష్మి, బాసమైన సరిత, మందా లావణ్య, భూక్యా.నరసమ్మ ను ఎన్నుకోవడం జరిగినది.

# "దివ్యాంగుల అభయం"



మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి 54వ జయంతి సందర్భంగా "దివ్యాంగుల అభయం" సేవా కార్యక్రమం

భద్రాచలం ఆగస్టు 1(నిజం చెప్పు చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దివంగత నేత, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే,కుంజా సత్యవతి 54వ జయంతి,ని పురస్కరించుకొని,ఆమె స్మారకంగా ఏర్పాటు చేసిన,కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలునిర్వహించబడ్డాయి.ఈ నేపథ్యంలో, శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన వికాసం స్పెషల్ స్కూల్ (మానసిక వికలాంగుల పాఠశాల జూనియర్ కాలేజీ ఎదురుగా) నందుదివ్యాంగుల అభయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పిస్తూ ప్రేమతో నిండిన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు, చినబాబు దొర, ఆవుల సుబ్బారావు, రామ్మోహన్ రావు, నిఖిల్ తదితరులు పాల్గొని, దివంగత నేత కుంజా సత్యవతిగారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# లిజంగు బాయి దేవస్థానాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ



–జంగు బాయి దేవస్థానాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు లిలి

ఇచ్చోడ ఆగస్టు 01,(నిజం చెపుతాం న్యూస్) ప్రసిద్ధి గాంచిన ఆదివాసుల ఆరాధ్య దైవం జంగుబాయి ని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు గారు దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వారికీ ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి పూజ కార్యక్రమలు చేయించారు. ముందుగా జంగు బాయి గుహలో హరితిపెట్టి పూజ కార్యక్రమలు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చేర్మెన్ సేద్మకి ఆనంద్ రావు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజ్ గోండ్ సేవ సమితి జిల్లా అధ్యక్షులు మాడవి శ్రీను తదితరులు ఉన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి కాంగ్రెస్ పార్టీ



నిజం రిపోర్టర్ పెబ్బేరు మండలం ఆగస్ట్ 01 (నిజం చెపుతాం): మండలం ఇవాళ జరిగిన రేషన్ కార్డులు పంపిణీలో భాగంగా పెబ్బేరు సహార ఫంక్షన్ హాల్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ ఆర్డీవో పెబ్బేరు మండల ఎమ్మార్వో మురళి గౌడ్ అలాగే వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి ఆధ్వర్యంలో ఐపీఎల్ మండలానికి ప్రస్తుత కార్డులు 545 కొత్తగా అలాగే 2200 చేర్పులు చేసి అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 32982వేల మందికి లబ్ధి చేకూరిందని కలెక్టర్ వివరించడం జరిగింది మెగా రెడ్డి మాట్లాడుతూ గడిచిన 18 నెలలకు ఆరుగ్యారెంటీలలో రెండు గ్యారెంటీ మినహాపూర్తిగా అమలు చేశాము ఆడపడుచులకు 2,500 ఆడపడుచులకు గాను కల్యాణ లక్ష్మికి తులం బంగారం రానున్న కాలంలో ఈ రెండు పూర్తి చేస్తామని దీనికి మా కాంగ్రెస్ ప్రభుత్వంప్రభుత్వం కట్టుబడి ఉంది చెబుతూ జిల్లాలో బిజెపి పార్టీ నీ బి ఆర్ ఎస్ పార్టీని నమ్మవద్దని పెబ్బేరు మండలంలో మురికి తుమ్మ చెట్లను కూకట్వేళ్లతో తీసివేసినట్లు బి ఆర్ ఎస్ పార్టీని పిరికివేయాలని గంటపదంగా నేను చెబుతున్నానని చెబుతూ అందరు కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అక్కిశ్రీనివాస్ గౌడ్ కారుపాకుల వెంకట రాములు గంధం రంజిత్ పంతం దయాకర్ రెడ్డి గంధం రాజశేఖర్ అడ్డాకుల రాజు గంధం ఉత్తంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బయలుదేరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 01(నిజం చెపుతాం):
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షీ నటరాజ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్ల నేతృత్వంలో ఉమ్మడి మెదక్ ఆందోల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రకు నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బయలుదేరిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్,నర్సింలు,రాజు, రవి పాటిల్ మాజీ సర్పంచ్లు, సర్దార్ నాయక్, శ్రీనివాస్ నాయక్,అర్జున్ మాజీ ఎంపీటీసీ, విజయ్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, పీర్ రెడ్డి,అశోక్ రావు పాటిల్, సిహెచ్ శివకుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి



తలమడుగు ఆగస్టు 01( నిజం చెపుతాం ప్రతినిధి ): మండలం లోని నిరుద్యోగులు ఈ నెల 5 వ తేదీన జిల్లా కేంద్రం లోని ఎస్టీయు భవన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవలని ఎస్వో వెంకటేశ్వర్లు తెలిపారు శుక్రవారం స్థానిక మహిళ సమాఖ్య భవనం లో నిరుద్యోగుల లతో కలసి సమావేశం పాల్గొన్నారు అనంతరం అధికారులతో కలసి జాబ్ మేళా కరపత్రాలు లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతున్న ఈ మెగా జాబ్ మేళా నిరుద్యోగులు ఒక వరం అని 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు పదవ తరగతి అపైన ఉత్తీర్ణులు అయినా యువతీ యువకులు ఎవరైనా ముందుకు రావాలని తెలిపారు అలాగే జాబ్ మేళకు ఆన్లైన్ లో ఎలా అప్లై చేసుకోవాలనే అంశం మీద అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శంకర్ ఎంపీవో వినోద్ సీనియర్ అసిస్టెంట్ నగేష్ జూనియర్ అసిస్టెంట్ రాజ్ మోహన్ సెక్రటరీ గజానాన్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు జరిగే అపురూప ఘట్టమే అఖండ జ్యోతి



– అజ్ఞానాన్ని తొలగించే అఖండజ్యోతి శబరి మాత : బలరాం జాదవ్

తలమడుగు ఆగస్టు 01( నిజం చెపుతాం ప్రతినిధి ): నెల రోజుల పాటు జరిగే శబరి మాత అఖండ జ్యోతి కార్యక్రమం ఒక అపురూప ఘట్టం అని తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధానకార్యదర్శ బలరాం జాదవ్ అన్నారు శుక్రవారం సుంకిడి గ్రామస్థులచే తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో సద్గురు శ్రీ శబరిమాత అఖండజ్యోతి కార్యక్రమంలో అయన పాల్గొన్నారు శ్రావణమాసంలో అమ్మవారి జ్యోతి నిరంతరంగా మాసం పాటు వెలుగడం అలాగే అమ్మవారు నిత్యం అలంకరణతో భక్తులకు దర్శనమివ్వడం చాలా సంతోషం అని తెలిపారు ఈ సందర్భంగా బలరాం జాధవ్ మాట్లాడుతు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక భావం కలుగుతుందని కజ్జర్ల గ్రామం అన్ని రంగాల్లో ముందుందని భక్తిలో కూడా ముందుందని కొనియాడారు ఆధ్యాత్మికచింతన అనేది ప్రస్తుత జీవన విధానానికి అవసరమని దీని వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని ఈ అఖండజ్యోతి 30 రోజులపాటు దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు శభరమ్మ రూపంలో దర్శనం ఇవ్వడం ఒక అపురూప ఘట్టం అని అన్నారు అనంతరం బలరాం జాధవ్ ను గ్రామస్తులు శాలువ తో సత్కరించారు ఈ కార్యక్రమం లో శబరి మాత ఆలయ కమిటీ సభ్యులు కాజ్జర్ల సుంకిడి గ్రామస్తులు అమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంజా గస్తీకి సిద్ధమైన పోలీసు అక్కలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 01(నిజం చెపుతాం):
గురువారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీసు అక్కలుగా పనిచేస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, మిషన్ గంజా గస్తీ కింద బలమైన సందేశాన్ని ఇచ్చారు.



గత ఆరు నెలలుగా కేజీబీపీ పాఠశాలల్లో పోలీసు అక్కలు నేరుగా పిల్లల చెంతకు వెళ్ళి, నెలలో ఒకరోజు వారితో గడిపి విద్యార్థుల సాధక బాధకాలను తెలుసుకుంటూ, పిల్లలతో మమేకమై, ఆనందంగా, ఉత్సాహంగా సమయం గడుపుతూ, వారితో కలసి భోజనం చేసి, విద్యార్థుల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పోలీసు అక్కలు తమ పాత్రను నిబద్ధతతో నిర్వహిస్తారు.
అదే నిబద్ధతతో "పోలీస్ అక్కలు తమ స్టేషన్ పరిధిలో, గంజాయి సంబంధిత కార్యకలాపాలను నిర్మూలించడంలో చురుకుగా పాల్గొనాలి". మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసు అక్కలు ముఖ్యంగా యువతకు అవగాహన కార్యక్రమాలు కల్పించి, యువతను చైతన్య పరచాలని సూచించారు."పోలీసు అక్క విధులను ఎలా అయితే నిబద్ధతతో నిర్వహిస్తున్నారో అదే విధంగా మిషన్ గాంజా గస్తీ కూడా మహిళా అధికారుల దైనందిన పోలీసింగ్లో భాగంగా మారాలి" అని స్పష్టం చేశారు.సమీక్ష అనంతరం గంజా గస్తీ ప్రచారంలో పాల్గొననున్న పోలీస్ అక్కలకు బ్యాడ్జిలు,బ్యాగులు, టీ–షర్టులు పంపిణీ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 01(నిజం చెపుతాం):
నారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణంలోని భూమయ్య కాలనీ లో శుక్రవారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని



వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజరూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించు కోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, పండరి రెడ్డి,అర్జున్ మాజీ ఎంపీటీసీ,ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్,నర్సింలు, మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్లు, మరియు కాలనీ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ డామేజ్ తో వాటర్ సరఫరా బంద్...

**సీసీ రోడ్డు పనుల కోసం వాటర్ పైప్ లైన్ డామేజ్ తో వాటర్ సరఫరా బంద్...**

**– అధికారుల సమన్వయ లోపంతో స్థానికులకు ఇబ్బందులు...**

**– ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు...**

గండిపేట్, ఆగస్టు 01 (నిజం చెపుతాం): సీసీ రోడ్డు పనుల కోసం జెసిబి ద్వారా రోడ్డును తవ్విన జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మంచినీటి సరఫరా పైప్ లైన్ పగలడంతో స్థానికులకు గత ఐదు రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయింది. స్థానికంగా మంచినీటి సరఫరా లేకపోవడంతో బస్తీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. లంగర్ హౌస్ లోని లక్ష్మీ నగర్ లో రోడ్డును తవ్వి నూతనంగా రోడ్డును వేసేందుకు జెసిబి ద్వారా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు గత ఐదు రోజుల క్రితం పనులను చేపట్టారు. ఈ క్రమంలో జెసిబి ద్వారా రోడ్డును తొలగించడంతో ఆ ప్రాంతంలో ఉన్న మంచినీటి సరఫరా ధ్వంసం





అయింది. దీంతో ప్రశాంత్ నగర్ ఫేస్ టు వాసుల కు మంచినీటి సరఫరా పూర్తిగా గత ఐదు రోజులుగా నిలిచిపోయింది. మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రశాంత్ నగర్ ఫేస్ టు కాలనీ లో నీటి కొరత ఏర్పడడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. అయితే అటు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తోపాటు జలమండలికి చెందిన అధికారులకు సమన్వయ లేకపోవడంతోనే ఈ సమస్య ఎదురయిందని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పైపులైను మరమ్మతు పనులు చేపట్టి మంచినీటి సరఫరా చేయాలని స్థానికులు కోరారు.అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు...గత ఐదు రోజులుగా జలమండలి నీటి సరఫరా లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి గోల్కొండ జిల్లా కౌన్సిల్ మెంబర్, ప్రశాంత్ నగర్ ఫేస్ టు కాలనీ ప్రధాన కార్యదర్శి ఆర్. రాజేష్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటు జలమండలి అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు అధికారులు ప్రజల సమస్యలు తీర్చేందుకే పని చేయాలని కానీ ప్రజలు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం విడ్డూరకరంగా ఉందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి పైపులైను పనుల మరమ్మతులు చేపట్టి నీటిని సరఫరా చేయాలని కోరారు. అంతేకాకుండా డ్రైనేజీ పనులు కూడా చేపట్టిన తరువాత సిసి రోడ్డును వేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. పనులు వెంటనే చేపడతాం...రోడ్డు పనులు చేస్తుండగా జలమండలికి చెందిన పైపులైన్ డ్యామేజ్ అయ్యాయని వెంటనే మరమ్మతు పనులు చేపట్టి నూతనంగా రోడ్డు వేస్తామని జిహెచ్ఎంసి సర్కిల్ 13 ఈ ఈ లాల్ సింగ్ తెలిపారు.

## యువత ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి...

-ఎమ్మెల్యే పంతం నానాజీ...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజాం బ్యూరో ఆగస్టు 1 :-

యువతకు ఉపాధి కల్పిస్తూ రైతులు ఆధునిక పరికరాలతో వ్యవసాయం చేసే విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పండురు గ్రామంలో వ్యవసాయ శాఖ సహకారంతో కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్ ను రూరల్ ఎమ్మెల్యేపంతం నానాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ఆధునిక పరికరాలు వినియోగిస్తూ సాగు లో వృద్ధి సాధించేందుకు ఉపయోగపడతాయన్నారు. తిమ్మాపురం యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో ఈ డ్రోన్ కొనుగోలు చేసినట్లు, ఐదుగురు సభ్యులుగా



ఏర్పడి గ్రామ సభ తీర్మానం ద్వారా ఎంపికైన వారు రెండు లక్షలు పెట్టుబడి పెడితే మిగిలిన ప్రభుత్వం ద్వారా అందజేస్తామని తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం లో నాలుగు డ్రోన్ లు,రూరల్ మండలం లో ఒకటి మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయశాఖ అదికారులు, బ్యాంకు అధికారులు,కాకినాడ రూరల్ అగ్రికల్చర్ ఆఫీసర్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో 'శ్యామ్' విజయభేరి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ , నిజం బ్యూరో ఆగస్టు 1 :-

పోలీస్ కానిస్టేబుల్స్-2025 ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలతో విజయభేరి మోగించారని శ్యామ్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ జి.శ్యామ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా ఈ రోజు ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు సంచలన విజయాలతో ప్రభంజనం సృష్టించారు. సివిల్ కానిస్టేబుల్స్ విభాగంలో 168/200 మార్కులతో జి.నానాజీ (రి.నెం. 4434322-విశాఖపట్నం) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. సివిల్ కానిస్టేబుల్స్ మహిళల విభాగంలో 159/200 మార్కులతో జి. రమ్యమాధురి (రి.నెం. 4318582- విజయనగరం) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. విభాగంలో కూడా 144.5/200 మార్కులతో యం.అచ్యుతరావు (రి.నెం.4008213-విశాఖపట్నం) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు.రాష్ట్రంలో అన్ని జిల్లాలకు కలిపి 6014



ఉద్యోగాలకు గాను ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు దాదాపు 4005కు పైగా ఉద్యోగాలను మా వద్ద ఆఫ్లైన్, ఆన్లైన్ కోచింగ్/టెస్ట్ సిరీస్/మెటీరియల్ ప్రోగ్రామ్ ద్వారా విజయం సాధించారు. సివిల్ పోలీస్ కానిస్టేబుల్ విభాగంలో గల 3504 పోస్టులకు గాను 2225 పోస్టులు,విభాగంలో గల 2510 పోస్టులకు గాను 1780 పోస్టులు సాధించి ఒకే ఉద్యోగ నోటిఫికేషన్లో 67% పైగా ఉద్యోగాలు కైవసం చేసుకున్న సంస్థగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ రికార్డు సృష్టించింది.మా ఆఫ్లైన్, ఆన్లైన్ క్లాసులతో పాటు 4 సంవత్సరాల పాటు నిరంతరాయంగా మేము నిర్వహించిన మోడల్ టెస్ట్ సిరీస్ మరియు మా ప్రామాణిక మెటీరియల్ తో మా విద్యార్థులు ఈ అద్భుత విజయాన్ని సాధించారని తెలియజేయడానికి గర్విస్తున్నామని తెలియజేశారు.విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలను మేము వినమ్రంగా స్వీకరిస్తున్నాము. ఈ ఫలితాలు మాలో స్ఫూర్తిని నింపి మా బాధ్యతను మరింతగా పెంచాయని భావిస్తున్నాము. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వారి పిల్లలను పోలీసులుగా తీర్చిదిద్దే బాధ్యతను మా శ్యామ్ ఇనిస్టిట్యూట్కి అప్పగించారు. ఆ బాధ్యతను మేము అత్యంత నిబద్ధతతో నిర్వహించాము. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము.మా శిక్షణపై నమ్మకం ఉంచి కష్టపడి చదివి విజయం సాధించిన ప్రతీ విద్యార్థికి, వారి తల్లితండ్రులకు మా అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాము.అదేవిధంగా ఒకటి, రెండు మార్కుల తేడాతో ఉద్యోగం అందుకోలేకపోయిన విద్యార్థులు నిరుత్సాహపడవద్దు మరియు ఆశ కోల్పోవద్దు. మీకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా నోటిఫికేషన్లను విడుదల చేశాయి మరియు మరో పోలీస్ నోటిఫికేషన్ త్వరలోనే ప్రకటిస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలియజేశారు. మీరు మీ ప్రయత్నాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తే తప్పక ఉద్యోగం సాధిస్తారు. కానిస్టేబుల్ పరీక్షా ఫలితాలను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, అధికారులందరికీ విద్యార్థుల తరపున మరియు శ్యామ్ ఇనిస్టిట్యూట్ తరపున కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకుంటున్నాము.2023 ఆంధ్రప్రదేశ్ సబ్-ఇన్స్పెక్టర్ ఫలితాలలో స్టేట్ టాపర్ ఎ. రామచంద్రారెడ్డి (ప్రకాశం) 288/400 మార్కులు మరియు స్టేట్ మహిళా టాపర్గా ఎల్. కృష్ణవేణి (విజయనగరం) 273/400 మార్కులు సాధించారు. మొత్తం 411 సబ్-ఇన్స్పెక్టర్ పోస్టులకు గాను 343 పోస్టులతో (83%) రికార్డు సృష్టించినట్లు శ్యామ్ తెలిపారు. మహిళా సబ్-ఇన్స్పెక్టర్ పోస్టులు మొత్తం 104కు గాను 76 పోస్టులు శ్యామ్ ఇనిస్టిట్యూట్ అభ్యర్థులు సాధించినట్లుగా తెలియజేశారు. అన్ని జోన్లలో పురుష, మహిళా విభాగాలలో టాపర్స్ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అభ్యర్థులే నిలిచినట్లుగా తెలియజేశారు.2023 తెలంగాణ సబ్-ఇన్స్పెక్టర్ ఫలితాలలో 276/400 మార్కులతో జి. రాజగోపాలరెడ్డి స్టేట్ టాపర్తో పాటు 31 ఉద్యోగాలు సాధించినట్లుగా తెలియజేశారు. ఇంకా 2023 తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో 155/200 మార్కులతో కె. భానుప్రకాష్ స్టేట్ టాపర్ తో పాటు 310కి పైగా సెలెక్షన్స్ సాధించారని తెలిపారు.

## పేదల సేవలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం

పేదల సేవలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రత్యేక అధికారి- జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

కాకినాడ, ఆగస్టు 1 (నిజం ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా సామాజిక భద్రత కింద అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం ఆగస్టు నెలకు సంబంధించి కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ కమిషనర్ భావన, ట్రైనీ కలెక్టర్ మానీషా లతో కలిసి పంపిణీ చేశారు. శుక్రవారం కాకినాడ 49వ వార్డులో నూతనంగా మంజూరైన స్పౌజు పింఛను కింద బొంతు అమ్మాజికి, వృద్ధాప్య పింఛన్లు అనసూరి లక్ష్మి, మేడిశెట్టి అమ్ములుకి ఫించన్ల సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా పింఛన్దారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి వీరపాండ్యన్ మాట్లాడుతూ.. పేదలకి సేవలు కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఎన్టీఆర్ భరోసా పింఛనులను ఇంటి వద్దనే అందించడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా దాదాపుగా లక్ష మందికి వితంతు పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పేద ప్రజలకు అండగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛనులను ప్రతినెల తొలిరోజు ఉదయం 7 గంటల నుంచే లబ్ధిదారుల గృహం వద్దనే గ్రామ/వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు పట్ల పింఛన్ల దారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.జె.నరసింహ నాయక్, కాకినాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేటీ సుధాకర్, ఇతర మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ యం.పి రావుల

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 01 (నిజం చెపుతాం):

వనపర్తి మండలం పెద్ద గూడెం తాండ లో వనపర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు ధర్మ నాయక్ మాతృమూర్తి మోతమ్మ అనారోగ్యంతో ఉండగా, అలాగే పార్టీ సీనియర్ కార్యకర్త నార్యా నాయక్ ను, పరామర్శించి వారికి మనోధైర్యం కల్పిస్తూ అన్ని విధాల మీకు అండగా ఉంటానని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ధర్మానాయక్, కృష్ణా నాయక్, శత్రు నాయక్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.



## పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల (నిజం చెపుతాం ):

పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కొండుబొట్ల వారి పాలెం లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే, పెన్షన్ల పెంపు



హామీ అమలు చేయడం జరిగిందని, అలాగే భర్త చనిపోయి మహిళలకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయడం జరిగిందని, త్వరలో అన్ని రకాల కొత్త పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి అధికారులతో పాటు నాయకులు పెన్షన్లు ఇవ్వాలని, ప్రజా సమస్యల తెలుసుకోవాలని, వాటిని పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బాపట్ల జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, బాపట్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు, భూత్ ఇంచార్జ్ ప్రతాప్, మార్పుఆనంద్, గజ్జె వెంకటేష్, రోశయ్య, వాసు, మల్లేశ్వరి,కూచిపూడి ఝాన్సీ రాణి, లుదియా, జయ, నజ్మా మరియు మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం): పిట్టలవానిపాలెం మండలం పిట్టువారిపాలెం గ్రామంలో బాలా కోటిరెడ్డి ,ఏట్ర శివనాగిరెడ్డి గార్ల ఇల్లు అగ్ని ప్రమాదానికి గురికాగా వారిని పరామర్శించి వేగేశన ఫౌండేషన్ తరపున వారికి ఆర్థిక సహాయం అందజేసిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్ , శివాజీ రెడ్డి, పిట్టలు సాయి బాబు రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చిత్రపటాన్ని తీసివేయాలన్న సీఐపై గళం ఎత్తిన దళిత సంఘాలు

బాపట్ల( నిజం చెపుతాం):బాపట్ల జిల్లా కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామ సర్పంచి గేరా రవీంద్రనాథ్ ఠాగూర్ నీ,పంచాయతీ ఆఫీసులో అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించాలని అసభ్యంగా మాట్లాడిన ఇంకొల్లు సీఐ ని సస్పెండ్ చేయాలని హోటల్ గౌతమ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చార్వాక. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ రాజు, గారా స్వరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తాతా జయప్రకాశ్ నారాయణ

బాపట్ల( నిజం చెపుతా ):బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల మండలంలోనంధిరాజుతోట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అర్హత కలిగిన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల అబ్జర్వర్ సాంబి రెడ్డి గారు, మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, తదితర చేతుల మీదగా, అధికారులతో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొనడం జరిగింది.



## సుంకిశాల రోడ్డులో ఏర్పడిన గుంతను పూడ్చాలి

-సిపిఎం డిమాండ్

వలిగొండ ఆగస్టు 1 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో సుంకిశాల రోడ్డులో ఏర్పడిన గుంతను పూడ్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుంకిశాల రోడ్డులో కమాన్ వద్ద ఏర్పడిన గుంత వల్ల అనేకమంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా గుంత ఏర్పడి ఆ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే పట్టణ కేంద్రానికి చెందిన ప్రయాణికులతో పాటు, సుంకిశాల, పులిగిల్ల గ్రామాలకు చెందిన ప్రయాణికులతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ రోడ్డు మార్గం ద్వారా వలిగొండ నుండి కాటేపల్లి వరకు కొనసాగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణం కోసం వెళ్లే అనేక మట్టి కంకర టిప్పర్లతోపాటు సుంకిశాల గ్యాస్ కంపెనీకి చెందిన వాహనాలు నిరంతరం ప్రయాణించడం జరుగుతుందని అధికారులు ఈ రోడ్డు మార్గం ద్వారా రోడ్డు పనులను పర్యవేక్షించేందుకు నిరంతరం ప్రయాణం చేస్తున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంటనే ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు బత్తిని రవీందర్, సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, వేముల లక్ష్మయ్య, ఆలకుంట్ల నరసింహ, కొమ్ము స్వామి, రేగు ఇస్తారి, మైసొల్ల నరేందర్, చేగురి రాములు, అండాలు, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## మన నోటి ఆరోగ్యం బావుంటే శరీర ఆరోగ్యం బావుంటుంది

-డా. అడ్డాల

కాకినాడ, ఆగస్టు 1 (నిజం ప్రతినిధి):

స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ కార్యాలయం లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన జాతీయ నోటి ఆరోగ్య దినోత్సవం సంధర్భంగా మహిళలకు టూత్ పేస్టు లు టూత్ బ్రష్ లు అందచేసారు.

కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"మన నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తే మన శరీర ఆరోగ్యం కూడా బావుంటుందని అన్నారు.

ఆగస్టు 1వ తేదీన నోటి పరిశుభ్రత దినోత్సవం (ఓరల్ హైజిన్ డే) జరుపుకుంటామని. ఇది నోటి ఆరోగ్యం మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే రోజు అని,నోటి ఆరోగ్యం మొత్తం ఆరోగ్యంలో ఒక భాగమని ప్రజలకు తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.అందమైన చిరునవ్వు కలిగి ఉండటానికి నోటి ఆరోగ్యం చాలా ముఖ్యమని,ఇది మీ మొత్తం శ్రేయస్సును కూడా ప్రభావితం చేస్తుందని, మీ దంతాలను రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాస్ ఉపయోగించడం మరియు క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సంప్రదించడం వంటి మంచి నోటి పరిశుభ్రత అలవాట్లను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన చిరునవ్వును కాపాడుకోవచ్చని, మీ నోటి సంరక్షణ ని నిర్లక్ష్యం చేయడం వల్ల నోటి దుర్వాసన, దంతాల నష్టపోవడం మరియు గుండె జబ్బులు, మధుమేహం మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వంటి దైహిక అనారోగ్యాలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా యేరూష ,డా సిరాజ్ ,అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, మహిళలు పాల్గొన్నారు.



## గౌడ కులస్తుల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

-పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్

ఆలేరు ఆగస్టు 1 (నిజం చెపుతాం):

గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.శుక్రవారం ఆలేరు మండలంలోని అన్ని గ్రామాల గౌడ కుల సంఘాలు కలిసి స్థానిక అతిథి గృహంలో పల్లె శ్రీనివాస్ గౌడ్కు ఘనంగా సన్మానం నిర్వహించాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులపై తనకు ఉన్న కృతజ్ఞతను వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పది లక్షల మందికి పైగా గీత కార్మికులకు అన్ని విధాల సహాయ,సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గౌడ కుల సమస్యలను సంబంధిత మంత్రి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ?12.10 కోట్ల ఎక్స్గ్రేషియా బకాయిలు విడుదల అయ్యేలా కృషి చేస్తానని చెప్పారు.గ్రామాల్లో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు అందకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ,వారి పిల్లల చదువుల కోసం భీమా సదుపాయం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు,గీత కార్మికుల సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మోరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లె శ్రీనివాస్ గౌడ్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి లభించడం గౌడ కులస్తులందరికి గర్వకారణమని చెప్పారు.గత ప్రభుత్వాలు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ,మద్యం దుకాణాల్లో 15% రిజర్వేషన్ హక్కులు అమలవ్వడం లేదని విమర్శించారు.పోటీ ప్రక్రియ వల్ల లాభాలు లిక్కర్ మాఫియాకే వెళ్లిపోతున్నాయని,కాబట్టి ఈ రిజర్వేషన్లు ప్రత్యక్షంగా మండల స్థాయి సొసైటీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను పరిశీలించిన ఎంపీడీఓ.

తుర్కపల్లి, ఆగష్టు 01(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను ఎంపీడీఓ లంకెలా గీతారెడ్డి పరిశీంచారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో మాట్లాడుతూ మేస్త్రి ఛార్జిల గురుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్దులతో మాట్లాడి సరైన సమయానయికి పెన్షన్ అందుతుందా అని తెలుసుకున్నారు.ఆమె వెంట ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి నర్సింహ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

వలిగొండ ఆగస్టు 1 (నిజం చెపుతాం):

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన ఇంజమూరి అండాలు అనారోగ్యంతో హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించడం జరిగింది. మృతురాలు భర్త నాగయ్య గత 15 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతురాలి కుమారుడు రాము కు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలువర్తి గ్రామ ప్రముఖులు, యువత, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,ఆగష్ట్1,(నిజం చెపుతాం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఎంపిక చేశారు.ఈ విషయమై త్వరలో అధికారికంగా ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసినది. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదురు నిలబడి బిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమిలో,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించినటువంటి మహానేతగా,కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,గెలుపుకు అర్నిశలు కృషిచేసి ఆయన భుజస్కందాలపై వేసుకొని గెలిపించినటువంటి వ్యక్తిగా,పార్టీలో పేరు సంపాదించుకున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి రాష్ట్ర హోం మంత్రి పదవిని ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.



## ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించిన జెడ్పి సీఈవో



జడ్చర్ల ఆగస్టు1, (నిజం చెపుతాం)
శుక్రవారం మున్సిపాలిటీలోని రెండవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు పనితీరును మరియు లబ్ధిదారులను నేరుగా కలిసి పనితీరు గురించి జెడ్పి సీఈవో వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి లబ్ధిదారులని అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది మా తరపున ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి వీలైనంత తొందరలో ఉచితంగా ఇసుక సప్లై చేయాలని కోరడం జరిగింది ఇంతవరకు లబ్ధిదారులని అడిగితే ఇసుక రావడం లేదు అని చెప్పుతున్నారు దీనిపైన ఉన్నత అధికారులు దృష్టి పెట్టి లబ్ధిదారునికి లాభమయ్యే విధంగా ఇసుక సరఫరా చేయాలని కోరుతున్నాను కౌన్సిలర్ బుక్కమహేష్ తెలియజేశారు.

## సెట్విన్ తో స్వయం ఉపాధికి ముందడుగు

**–ఈనెల 8న ప్రారంభించనున్న మంత్రి వాకిటి శ్రీహరి**

**–అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**–మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత**





జడ్చర్ల ఆగస్టు 1, (నిజం చెపుతాం)
సెట్విన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణతో యువతీ యువకుల స్వయం ఉపాధికి ముందడుగు పడుతుందని ఈనెల 8న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించనున్నారని జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత అన్నారు శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో ప్రాణమానికి సిద్ధమవుతున్న సెట్విన్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి విజయ్ కుమార్ స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చైర్ పర్సన్ పరిశీలించారు. సందర్భంగా చైర్ పర్సన్ పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి కోఆర్డినేటర్ విజయ్ కుమారులు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సెట్విన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో నిరుపయోగంగా ఉన్న ఎస్టీ హాస్టల్ బిల్డింగ్ కు సుమారు పది లక్షల నిధులతో మరమ్మతులు చేయించి యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో మహిళలకు టైలరింగ్ బ్యూటీ పార్లర్ హౌస్ వైరింగ్ ఎలక్ట్రీషియన్ ఏసీ ఎలక్ట్రీషియన్ కంప్యూటర్ ఎమ్మెస్ ఆఫీస్ వంటి వాటిపై ఐదు రకాల టెక్నికల్ శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేపట్టారని ఇందులో చిక్షణ పొందుతున్న వారికి స్టడీ మెటీరియల్ బుక్స్ కూడా అందజేయడం జరుగుతుందని ఇందులో ఎడ్యుకేషన్ డ్రాప్ అవుట్ అయిన వారైనా పెళ్లి చేసుకొని ఇంట్లో ఉంటున్న మహిళలు అయినా వయసుతో సంబంధం లేకుండా 16 ఏళ్ల పైబడిన వారు ఎవరైనా ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందవచ్చని సెట్విన్ లో ఒక్క బ్యాచ్కు మూడు నెలల శిక్షణ ఉంటుందని ఒక్కో బ్యాచ్ కు 80 మంది అభ్యర్థులకు శిక్షణ అందిస్తామని శిక్షణ పొందిన వారికి తెలంగాణ ప్రభుత్వ గుర్తింపుతో సెట్విన్ సమస్త నైపుణ్య సర్టిఫికెట్లను అందజేస్తుందని తెలిపారు. చెట్విలో శిక్షణ పొంది సర్టిఫికెట్లు పొందడం అంటే మినీ ఐటిఐ సర్టిఫికెట్ పొందినట్లేనని అన్నారు. ఈ శిక్షణకు నామమాత్రంగా రుసుము ఉంటుందని ఒక్క బ్యాచ్ కు 4.5లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని మొదటి విడత బ్యాచ్ ఖర్చు మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వయంగా చెల్లిస్తానని చెప్పారని ఈ చదవకాశాన్ని జడ్చర్ల నియోజకవర్గ నిరుద్యోగ యువత యువతీలు గృహిణీలు ఎవరైనా సరే పదవ తరగతి పాసైన వారు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లత కుమ్మరి రాజు చైతన్య చౌహాన్ విజయ్ కుమార్ రమేష్, గుండు ఉమాదేవి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ నిత్యానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత్, జావిద్, మాలిక్ షాకీర్ ,రఘు, షాగంటి రఘు, చిన్న బాబు,బాలు,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## దేశి ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

రామగుండం ఆగస్టు 1, (నిజం న్యూస్)
ప్రాజెక్ట్ డైరెక్టర్,ఆత్మ, పెద్దపల్లి జిల్లా ద్వారా,దేశి (డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్ పుట్ డీలర్స్)ప్రవేశముల కొరకు,80 దరఖాస్తులు జిల్లా లోని ఎరువు విక్రయ మరియు క్రిమిసంహారక లైసెన్స్ మరియు10 వ తరగతి విద్యార్హత కలిగియున్న డీలర్ల నుండి ఆహ్వానించడమయినది. దేశి డిప్లమా ప్రవేశం డీలర్ల కొరకు,రూ.14000 డిమాండ్ డ్రాఫ్ట్ మరియు భవిష్యత్తులో లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకునే ఇతరులకు రూ.28000 ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ దేశీ పెద్దపల్లి పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ తీయవలసి ఉంటుంది,ఈ కోర్సులో 48 తరగతులు ప్రతి ఆదివారం మరియు మార్కెట్ సెలవు రోజున నిర్వహించబడును.పెద్దపల్లి జిల్లాలో రెండు దేశి బ్యాచులు ఏకకాలంలో నిర్వహించడానికి ఇద్దరు సమన్వయ కర్తల (ఫెసిలిటేటర్) కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమయినది.దరఖాస్తుదారులు వ్యవసాయ డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసి 5 సంవత్సరాలు వ్యవసాయానికి సంబందించిన రంగం లో పనిచేసిన అనుభవం కలిగి ఉండాలి.(పూర్తి వివరాలకొరకు ప్రాజెక్ట్ డైరెక్టర్,ఆత్మ,పెద్దపల్లి జిల్లా కార్యాలయం లో సంప్రదించగలరు) ప్రకటనను అనుసరించి దరఖాస్తులను ప్రభుత్వ పనిదినాలలో ప్రాజెక్ట్ డైరెక్టర్,ఆత్మ(వ్యవసాయ శాఖా),పెద్దపల్లి జిల్లా కార్యాలయం రూమ్ నెం.220,మొదటి అంతస్తు,జిల్లా సమీకృత అధికారుల కార్యాలయాల సముదాయ భవనము (న్యూ కలెక్టరేట్)లో చివర తేదీ: 13-08-2025 సాయంత్రం5.00 గంటల లోపు సమర్పించ గలరు.

## కొత్తగూడ మండల ఏపీఎంగా రవీందర్ బాధ్యతల స్వీకరణ



కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 1(నిజం న్యూస్)
కొత్తగూడ మండల నూతన అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏపీఎం)గా రవీందర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో గూడూరు మండలంలో ఏపీఎగా విజయవంతంగా సేవలందించిన ఆయన, బదిలీపై నేడు కొత్తగూడ మండలానికి వచ్చారని వెల్లడించారు. కొత్తగూడ మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని రవీందర్ చెప్పారు.

## నడిగడ్డ యాదగిరి మూడో వర్ధంతి సందర్భంగా హెల్త్ క్యాంప్

**–శివ యాద్ మెమోరియల్ చారాటబుల్ ట్రస్టు ఫౌండర్ నడిగడ్డ శైలజ**

తొర్రూరు ఆగస్టు 01(నిజం చెప్పుతాం)
ఈరోజు నడిగడ్డ యాదగిరి మూడవ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో విశ్రాంతి భవనంలో నిర్వహించిన శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నడిగడ్డ శైలజ కుమారుడు నడిగడ్డ శ్రీశాంత్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు జలగం శీను మెగా ఫ్యాన్స్ , అధ్యక్షులు పాషా ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ పాల్గొని నడిగడ్డ యాదగిరి అన్న ఫోటోకు పూల మాల వేసి మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థించారు నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ నడిగడ్డ యాదగిరి సేవలు మరువలేనివి వారి బాటలో నడుస్తున్న నడిగడ్డ శైలజ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు పల్లెర్ల రమేష్ వడ్లూరి రజనీకాంత్ కొండ్లె ఉమేష్ గట్ల సతీష్ జక్కుల శంకర్ మహేష్ లు పాల్గొన్నారు.




## బండలవాగు-ముర్మూర్ ప్రాజెక్టుల వల్ల రైతులకు శాశ్వతంగా నీటి ఊరట



రామగుండం ఆగస్టు 1, (నిజం న్యూస్)
రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,స్థానిక గాంధీనగర్ లోని క్యాంపు కార్యాలయంలో.. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో..కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,తాజా మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,డివిజన్ సోషల్ మీడియా టీం సభ్యులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...అధ్యక్షుడు బొంతల రాజేష్ "రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రమ ఫలితంగా అంతర్గాం, పాలకుర్తి మండలాల రైతులకు జీవితంలో మార్పు తీసుకురానున్న రెండు మహత్తర ప్రాజెక్టులు- బండల వాగు ప్రాజెక్ట్ మరియు ముర్మూర్ ఎత్తిపోతల పథకం- ప్రారంభంతో ఈ ప్రాజెక్టుల ద్వారా,వేల ఎకరాల పొలాలకు సాగునీరు అందనుండటంతో రైతులు నీటి కోసం తలమునకలు పడే రోజులు ఇక ముగియనున్నాయి"అని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి,ఈనెల 3వ తేదీన ఉదయం 10 గంటలకు అంతర్గాం మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరుకానున్నారు.ఈ నేపథ్యంలో,వారికి ఘనంగా స్వాగతం పలకడమే కాక, రామగుండం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసేలా భారీ స్థాయిలో నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ డివిజన్ నాయకులకు,సీనియర్ కార్యకర్తలకు,మాజీ కార్పొరేటర్లకు గ్రామ ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించారు.ఈ రెండు ప్రాజెక్టులు- బండలవాగు,ముర్మూర్ -రాయితీ పై నీటి పంపకాలు,పంటలకు నిరంతర సాగునీటి సరఫరా,భూగర్భ జలాల రీచార్జ్ వంటి ప్రయోజనాల ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయనున్నాయి.బొంతల రాజేష్ మాట్లాడుతూ..."ప్రతి కార్యకర్త ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించి,రైతుల అభివృద్ధికి పాలకులుగా నిలవాలి.ఈ కార్యక్రమం కేవలం ఓ ప్రారంభోత్సవం మాత్రమే కాదు,ఇది రైతుల ఆశల ఆరంభం" అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమైనట్లు



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు1(నిజం చెపుతాం)
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న రైతాంగానికి ఇచ్చిన రెండు లక్షల లోపు రుణమాఫీ కోసం రైతులు రెండు లక్షల పైన అప్పు ఉంటే రుమాఫీ కాదనే ఉద్దేశంతో లక్షలు లక్షలు వడ్డీకి తెచ్చి రెండు లక్షల లోపు ఉంటే మాత్రమే రుణమాఫీ అవుతుందని రెండు లక్షల పైన ఉన్నవి కడితే కూడా రుణమాఫీ కాకపోగా తెచ్చిన వడ్డీలే భారమవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ ఆవేదన వ్యక్తం చేశాడు. టిఆర్ఎస్ అధికారంలో ఉండగా వరి వేస్తే ఉరి వేసుకోవడమే అంటేనే టిఆర్ఎస్ ను గద్దె దింపి కాంగ్రెస్ను గద్దెనెక్కిస్తే సన్న ధాన్యానికి క్వింటాకు 5000 బోనస్ అని చెప్పి నమ్మబలికి ఇప్పటివరకు పూర్తిగా బోనస్ చెల్లించకపోగా ధాన్యం కొనుగోలు కేంద్రం దారుని అడిగితే ప్రభుత్వం ఇవ్వంది మేము ఎక్కడి నుంచి వేయాలని అంటున్నారని రైతులేమో వ్యవసాయానికి దేనికైనా ఖర్చులకైనా వస్తా ఏమో అనుకుంటే కొండకు ఎదురు చూసినట్లు చూడాల్సి వస్తుందని అంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు .వేసంగి సీజన్లో వడగండ్ల వాన (రాళ్ల వర్షాలకు) కొన్ని ప్రాంతాల్లో అసలు వరి కోస్తే కోత కోళ్లు కూడా రావని కోయకుండా వదిలివేశారని ప్రభుత్వం హడావుడిగా సర్వేలు చేయించి ఎకరాకు పదివేల చొప్పున నష్టపరిహారం బ్యాంక్ ఖాతాలో వేస్తారని ఎదురుచూస్తుండగా మరి కొంతమంది ఏమో చెక్కుల రూపంలో ఇస్తారని వాదోపవాదాలు చేస్తున్న ఆ చెక్కులు లేవు. ఆ బ్యాంకు ఖాతాల్లో లేవని నిరాశకు గురి అవుతున్నారని దావూద్ అన్నారు.రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో పడితే రైతు అప్పు ఉన్నారని బ్యాంకు ఖాతాను హోల్డ్ లో పెట్టి డబ్బులు డ్రా చేసుకోకుండా అప్పు క్రింద నిలిపివేస్తున్నారని అప్పు ఎప్పుడైనా అప్పుగానే ఉంటుందని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అంత మాత్రం తెలియదా అని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశాడు.మరొకవైపు రెండు లక్షల లోపు రుణమాఫీ విషయంలో కెనరా బ్యాంక్ ఏటూర్ నాగారం బ్రాంచ్ లోనో మిగతా అన్ని బ్రాంచుల్లోనూ తెలియదు కానీ లోన్ అకౌంట్ నెంబర్ 2,3 సంవత్సరాలకు ఒకసారి మారుతుందని. గతంలో ఉన్న లోన్ నెంబర్ ప్రభుత్వానికి రుణమాఫీకి పంపితే ప్రస్తుత లోన్ నెంబరు లో పడలేదు. పాత లోన్ నెంబర్ లో పడి మీ రుణమాఫీ డబ్బులు వాపస్ వెళ్లాయని రైతులకు మేనేజర్ చెబుతున్నారని రైతులు తిరిగి బ్యాంకు మేనేజర్ ని మమ్మల్ని ఏం చేయమంటారని రైతులు అడిగితే దురుచుగా కలెక్టర్ ను అడుక్కోండి మమ్మల్ని ఏం చేయమంటారంటు. లేకపోతే గ్రీవెన్స్ లో దరఖాస్తు పెట్టుకోండి వాళ్లకు తెలియదా అని అంటున్నారని రైతులని వాపస్ పంపుతున్నారని రైతులేము బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని లేనిపక్షంలో కలిసొచ్చే పార్టీలను. ప్రజా సంఘాలను. రైతు సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని దావూద్ హెచ్చరించారు.

## గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తొర్రూరు ఆగస్టు 01(నిజం చెప్పుతాం)
హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని యశస్విని రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం అనుసంధానం జరగాలనే దృష్టితో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్టు, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఉన్నదన్న బలమైన సందేశాన్ని పంపినట్టు పర్యవేక్షకులు అభిప్రాయపడ్డారు.


## గార్ల రైల్వే స్టేషన్‌కు డిఆర్ఎం రాక

గార్ల, ఆగస్టు 1,నిజం న్యూస్:-
సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ కే గోపాలకృష్ణ విజయవాడ నుండి కాజీపేట వరకు, రైల్వే లైన్స్ విజిట్ చేస్తున్న సమయంలో గార్ల డోర్నకల్ డిఆర్సి యు కమిటీ మెంబర్లైన ఖాదర్ భాయ్ లచ్చిరాం నాయక్ గార్ల రైల్వే ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు డిఆర్ఎం కే, గోపాలకృష్ణ విజ్ఞప్తి చేయగా విన్నవించగా గార్ల రైల్వే స్టేషన్ లో ట్రైన్ నిలుపుదల చేసి, గార్ల రైల్వే స్టేషన్ సమస్యలపై వినతి పత్రం తీసుకొని గార్ల పుర ప్రముఖులు, యువకులు, పెద్దలచే సమస్యలు సానుకూలంగా తెలుసుకోవడం జరిగింది. పాల్గొన్న పెద్దలచే డిఆర్ఎంకు శాలువాతో సన్మానించడం జరిగినది.గార్ల రైల్వే స్టేషన్ వరండా షెడ్ నిర్మాణం చేయాలని, ఒకటి రెండు ఫ్లాట్ ఫారం పొడిగింపు చేయాలని, రాంపురం గ్రామ ప్రజలకు రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, టాయిలెట్లు మరియు లెట్రిన్ సౌకర్యాలు మెరుగుపరచాలని డిస్ప్లే సౌకర్యం కల్పించాలని, మరియు శాతవాహన ఎక్స్ప్రెస్ ,ఉదయం విజయవాడ వెళ్లే ప్యాసింజర్ నిలుపుదల చేయాలని తదితర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. డిఆర్ఎం అధికారితో బాటు సంబంధిత రైల్వే అధికారులు సీనియర్ డిసిఎం సుపాలి డి.ఎస్.టి ప్రియా తదితర రైల్వే అధికారులు కూడా ఉన్నారు.ఈ కార్యక్రమంలో కె.ఈశ్వర్ లింగం, గుండ వెంకట్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, గోదా ప్రణయ్ జైన్ బంటు మనోజ్ అగర్వాల్, హాథీ రామ్ రాజశేఖర్ వీరస్వామి అన్నం శ్రీను జాన్ కాన్, బొడ్డు నరసింహారావు, బాలరాజు, బబ్లు, పి,నాగరాజు, టైల్స్ యాకుబ్ పాషా, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మనసున్న మహారాజులకు కృతజ్ఞతలు తెలిపిన

**–అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 01 నిజం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, యుపీఎస్ స్కూల్ లో , ప్రైమరీ స్కూల్ లలో, మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని, ప్రైమరీ స్కూల్ లలో, విద్యార్థిని ,విద్యార్థులు, 270 మందికి,అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న , విద్యార్థిని, విద్యార్థులకు, నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్స్, పంపిణీ చేసినట్లు తెలిపారు, జిల్లా అధ్యక్షులు, చింత వెంకన్న మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు, 270, మందికి , నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన, మనసున్న మహారాజులకు,అంబేద్కర్ పూలే మహాజన సంఘం, కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని,అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న,అన్నారు.

## మంత్రి వివేక్ సన్మాన మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



రామగుండం ఆగస్టు 1, (నిజం న్యూస్)

**–కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం మధు**

తెలంగాణ రాష్ట్ర సాధనలో గడ్డం వివేక్ వెంకటస్వామి పాత్ర కీలకమని తెలంగాణ ఉద్యమంలో..ఎంపీలతో కలిసి,వివేక్ వెంకటస్వామి పోరాటం చేసి, సాధించుకున్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేబినెట్ లో కార్మిక మరియు గనుల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా,పెద్దపల్లి జిల్లాకు వస్తున్న వివేక్ వెంకటస్వామికీ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో..పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ఎంబీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పౌర సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం మధు పిలుపునిచ్చారు.

## పత్తి సమ్మయ్య దంపతులకు ఘనంగా సన్మానం



తొర్రూరు ఆగస్టు 01(నిజం చెప్పుతాం)
మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల మారుమూల గ్రామ పత్తి పుల్లయ్య - ఎంకమ్మ ప్రథమ పుత్రుడిగా జన్మించినాడు, అంచలంచెలుగా ఎదుగుతూ.. దైవ, సమాజ సేవకై కంకణం కట్టుకున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ గ్రామ అభివృద్ధికై తనవంతుగా సహాయసహకారాలు అందిస్తూ ముందడుగువేస్తున్నారు అదేవిధంగా ఇటీవల కాలంలో తాను తొర్రూరు పట్టణంలోని (పాటిమీద శివాలయం) తన సొంత ఖర్చులతో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వామి శివాలయాన్ని పున:నిర్మాణం చేసి, తానే వేధ పండితులతో హెూమ , యాగాలతో అతిరథ మహాను బావులను, శివభక్తుల, పెద్దల సమక్షంలో ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది.కావున తన సేవను గుర్తించి శ్రీ జంగమేశ్వర శివస్వామి కమిటీ వారు ముందుకువచ్చి పత్తి సమ్మయ్య - చిలకమ్మ ఆదర్శ దంపతులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు - టేకు సమ్మయ్య ,ఉపాధ్యక్షులు-అల్లం వెంకన్న ,ప్రధానకార్యదర్శి- పస్తం సాంబ ,ప్రధాన కార్యాదర్శి- నర్కుటి జంపా ,కోశాధికారి-నర్కుటి అనిల్ మరియు కమిటీ సభ్యులుభూతం మద్దయ్య , నర్కుటి బద్రి, అల్లం దుర్గా, భూతం భరత్, భూతం లింగయ్య పస్తం ఉప్పలయ్య, టేకు రమేష్ , పస్తం ప్రసాద్, తూర్పటి శివగోపాల్, కడవంచి భాష, అల్లం రాకేష్, గంధం సంతోష్, మరియు కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు ఆగస్టు 01 ( నిజం చెప్పుతాం)
అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి కోరారు. ఈనెల 1 నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలు భాగంగా శుక్రవారం మండలంలోని మడిపల్లి, ఖానాపురం, గుర్తురు, సోమారం, జీకే తండా, పెద్ద మంగ్య తండాలతో పలు గ్రామ పంచాయతీల పరిధిలోని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలను ఆయా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే మురుపాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లిపాలు సజీవ పౌష్టిక ఆహారంగా పరిగణించబడతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూర పాలు గుడ్లు మాంసం ఎక్కువ తీసుకోవాలని దీనివల్ల తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె గౌసియా, అంగన్వాడి టీచర్లు సోమ విజయ, ఎం. పద్మ, రజిత,అరుణమ్మ, ఉదయశ్రీ,సుజాత, శాంతి, టి.సరస్వతి, బి. వసంత, సంధ్యారాణి, రమాదేవి, మహేశ్వరి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు

**–మండల రైతులు సమావేశానికి హాజరు కాగలరు.**

**–మండల తాహశీల్దార్ నాగరాజు.**



బయ్యారం:అగష్టు. 01.(నిజం చెపుతాం)
మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై,ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు సలహాల సూచనల కొరకు రాష్ట్ర రైతు సంఘం కమిషన్ నాయకులు శనివారం బయ్యారం మండలానికి వస్తున్నట్లు మండల తాహశీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ అధికారి రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు ఉన్న భూమీ సంబంధించిన సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ ధరణి కమిటీ సభ్యుడు వ్యవసాయ చట్టాల నిపుణులు,న్యాయవాది ఎమ్.సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మండలంలోని బయ్యారం రైతు వేదికలో శనివారం సాయంత్రం 4 గంటలకు రైతులతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని తాహశీల్దార్ కోరారు.

## నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

**– నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మునేష్, రమేష్ –**

**– మరిపెడ పట్టణ నూతన కమిటీ ఎన్నిక**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 01 నిజం న్యూస్
నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామని, ఏళ్ల తరబడి వారు పడుతున్న సమస్యల సాధన దిశగా పని చేస్తామని మరిపెడ పట్టణ శ్రీరామ నాయిబ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడాల మునేష్, ఉప్పల రమేష్ అన్నారు. శుక్రవారం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉప్పల సోమయ్య, ఉప్పల సత్యంల ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ నూతన కమిటీని మునిసిపాలిటీ కేంద్రంలోని రామాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవ అధ్యక్షుడిగా గుడిమల్ల యాదగిరి, అధ్యక్షుడిగా మామిడాల మునేష్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల రమేష్, కోశాధికారి నాగవెల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఉల్లందుల యుగంధర్, సహాయకార్యదర్శులు ఉప్పల మహేష్, ఉబ్బనపల్లి నవీన్, సభ్యులు మామిడాల వెంకన్న, గుడిమల్ల మల్లేషం, ఉల్లేందుల సతీష్, కుమ్మరికుంట్ల యాకయ్య, ఉప్పల రామకృష్ణ లను ఎన్నుకోవటం జరిగింది. తమపై నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్న సభ్యులకు, తమ ఎన్నికకు సహకరించిన నాయి బ్రాహ్మణ మండల కమిటీ బాధ్యులకు అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలమల్లు, సునీల్, నవీన్, గడ్డం నరేష్, అభిరాం, యాకయ్య, పాపులు, శ్రీను, రాములు, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.